క్లుప్తంగా

'లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం'కు అవార్డులు



అవార్డు అందుకుంటున్న ప్రభాకర్ రెడ్డి

ఖమ్మంగాంధీ చౌక్: పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్‌కు అవార్డులు దక్కాయి. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలో 2024–25 సంవత్సరంలో ఉత్తమ సేవలందించిన క్లబ్‌లకు అవార్డులను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రేట్ నిర్వహించిన పర్యావరణ కార్యక్రమాలు, ఆకలి నివారణ, యూత్ ఎంపవర్‌మెంట్ వంటి సేవలకు నాలుగు అవార్డులు దక్కాయి. ఈ అవార్డులను అధ్యక్షుడిగా పనిచేసిన పెసర ప్రభాకర్ రెడ్డికి గవర్నర్ పీఆర్.యరాల, ఎలెక్ట్ గవర్నర్ మదన్‌మోహన్ రేపాల, వైస్‌గవర్నర్లు ప్రసాద్, సతీష్‌కుమార్ అందించారు. క్లబ్‌కు అవార్డులు దక్కటంపై క్లబ్ గ్రేట్ ప్రతినిధులు డాక్టర్ రాఘవ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, బాలయ్య, వసుంధరా దేవి, ప్రస్తుత ప్రతినిధులు ఉపేందర్ రెడ్డి, డాక్టర్ సరిన్‌రెడ్డి, నాగిరెడ్డిలు అభినందించారు.

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2024 మార్చి నెల నుంచి వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. 16 నెలల నుంచి విడుదల కాకపోవటంతో అనేక మంది ఉద్యోగులు చనిపోయారన్నారు. కొంతమంది ఉద్యోగులు రాష్ట్ర హైకోర్టులో ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల కోసం కోర్టును ఆశ్రయించారన్నారు. ఈ సమావేశంలో కృష్ణయ్య, సుబ్బయ్య, చెంచు రెడ్డి, డీకే.శర్మ, ఉపేందర్ రావ్, సాంబశివ రావు, రఘుపతి రెడ్డి, కాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మం అర్బన్: నగరంలోని కొత్తగూడెం 14వ, 15వ డివిజన్ పరిధిలో మాజీ ఎంపీటీసీ ఎర్రబోయిన లింగయ్య భవనంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు జీవన్‌కుమార్ యాదవ్, రవిశంకర్, బి.అభిలేష్ తదితరులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, నాయకులు యుద్ధన బోయిన మంగయ్య, మెర్రిమేకల వెంకన్న, యర్రబోయిన గోవిందర్‌రావు, మొర్రిమొల వెంకటనారాయణ, ప్రసాద్, లక్ష్మయ్య, శంకర్, యర్రబోయిన ఉపేందర్, జక్కుల కోటి, భాస్కర్, అమరయ్య, చిన్న వెంకటయ్య, వీరయ్య, శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	తమ్ముడు
వినోద	ఏ మాయ చేసావే, సూపర్‌మ్యాన్
సాయిరాం	కొత్తపల్లిలో ఒకప్పుడు
ఆదిత్య	జూనియర్
శ్రీనివాస	మై బేబి, కుబేర

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	36	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	70		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	180		20
బీర	26	తోటకూర	4
దొండ	28		20
పొట్లకాయ	40	గోంగూర	3
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	48		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

కోట్లు వెచ్చించారు.. ఆపేశారు




మధ్యలోనే వదిలేసిన వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ షెడ్లు నిర్మాణాలు

అసంపూర్తిగా మార్కెట్ షెడ్ల నిర్మాణం

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..
- వినియోగంలోకి తేవాలంటున్న స్థానికులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ ఖానాపురం పారిశ్రామిక ప్రాంతంలో కోట్లు వెచ్చించి నిర్మించిన వెజిటబుల్, నాన్‌వెజ్ మార్కెట్ షెడ్లు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ఖానాపురం సెంటర్‌లో ఖమ్మం- ఇల్లెందు ప్రధాన రోడ్డులో ప్రజలకు అవసరమైన మార్కెట్ ఏర్పాటుకు రెండెకరాల విలువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టీఎస్‌ఆగ్రో నుండి సేకరించి నిర్మాణాలు ప్రారంభించినా, పనులు మధ్యలో ఆగిపోయి ప్రస్తుతం ఆ నిర్మాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ పనులు ఏడాదిన్నరగా ఎక్కడికక్కడే ఆగిపోయాయి. రెండు భారీ షెడ్ల నిర్మాణానికి దాదాపు రూ.7 నుంచి రూ.8 కోట్ల వరకు వ్యయం చేసినట్లు సమాచారం. అయితే వాటిని పూర్తి చేయకుండానే అసంపూర్తిగా పనులు ఆగిపోయాయి. నిర్మాణాలు ఆగిపోవడంతో చుట్టూ కంప చెట్లు పెరిగి, చెత్త పేరుకుని, కుక్కలు, పందులు సంచరించే స్థలంగా మారింది. రాత్రివేళల్లో మందుబాబుల అడ్డాగా మారిన ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వినియోగంలోకి తెస్తే ఉపయోగమే..



అసాంఘిక పనులు జరుగుతున్న షెడ్లు

ఈ మార్కెట్ పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తే ఖమ్మం- ఇల్లెందు రోడ్ పరిధిలోని రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి మండలాలు సహా ఖమ్మం నగరంలోని 1, 2, 3, 4, 5, 6 డివిజన్ల ప్రజలకు మార్కెట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నది స్థానికుల అభిప్రాయం. ఇటీవల ఈ నిర్మాణాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాంతాన్ని సందర్శించి, నిర్మాణాలను పరిశీలించారు. ఈ షెడ్లను హోల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్‌గా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినా ఇప్పటి వరకు అది కూడా కార్యరూపం దాల్చలేదు. ఈ రోడ్డు మార్గంలోని గ్రామీణ ప్రాంతాల పరిధిలో రైతులు పండించిన వివిధ రకాల కూరగాయాలు, ఆకు కూరలు తదితర వాటిని ఇదే మార్కెట్‌లో అమ్మకాలు చేస్తే ఒక వైపు రైతులకు, మరో వైపు ఈప్రాంతంలోని కొనుగోలు దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి షెడ్ల నిర్మాణాలు పూర్తి చేసి, వాటిని ప్రజావసరాలకు వినియోగించాలంటూ ఈప్రాంతవాసులు కోరుతున్నారు.

అందుబాటులోకి తేవాలి..



ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేసిన వెజ్, నాన్‌వెజ్ మార్కెటును ప్రారంభించి అందుబాటులోకి తీసుకోచ్చే ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సారించాలి..

\- కొమ్ము భాస్కర్, స్థానికుడు

పనులు పూర్తి చేయాలి



కూరగాయల మార్కెట్‌ను అందుబాటులో తెస్తే కొనుగోలు దారులతోపాటు, ఈప్రాంతంలో వివిధ రకాల పంటలను పండించే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నిలిచిన పనులు పూర్తి చేయించి వెంటనే వినియోగంలో తీసుకురావాలి.

\- గుత్తా రవి చిమ్మపుడి

అసాంఘిక పనులకు అడ్డాగా..



నిర్మాణాలు మధ్యలోనే ఆపివేయడంతో అసాంఘిక పనులకు అడ్డాగా మారింది. పనులు పూర్తి చేస్తే ఈ ప్రాంత వాసులకే కాక ఇల్లెందు రోడ్డులోని మూడు మండలాల ప్రజలకు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

\- వంటికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, 4వ డివిజన్

ప్రభుత్వ పథకాలను వివరించాలి



చెక్కులు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతీ స్థానం విజయం సాధించేలా కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో వివరించాలని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 40 మందికి రూ.11 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ కోసం గతంలో ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ వ్యాపారి కడియాల వెంకటేశ్వరరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, బొందయ్య, రావెళ్ల కృష్ణారావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్‌బాబు, కడియాల నరేష్, ఏడుకోండలు, చావా కృష్ణమూర్తి, బెల్లం శ్రీనివాస్, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సంఘం కమిటీ నియామకం



ఎన్నికైన జిల్లా కమిటీ

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొణిజర్ల మండలానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్ సలీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖమ్మం పట్టణం త్రీ టౌన్ ఏరియాకు చెందిన ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్‌ను నియమించారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బడేసాహెబ్ మాట్లాడుతూ.. జిల్లాలో సంఘ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సుభాని బాబు, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు, నాయకులు అన్వర్ పాషా, జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సిద్ధిక్, జిల్లా నాయకులు షేక్ మస్తాన్, వలి తదితరులు పాల్గొన్నారు.

సరైన పోస్టింగ్‌లు ఇవ్వడం లేదు



మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరుకాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్‌లు ఇవ్వడం లేదని మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు గుండాల కృష్ణ అన్నారు. ఆదివారం తెలంగాణ మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంత సంఘం 3వ వార్షికోత్సవ సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ... జిల్లాలో రెవెన్యూలో కలెక్టర్లుగా, పోలీసు శాఖలో ఎస్పీలుగా, విద్యా శాఖలో డీఈఓలుగా పనిచేసి వారి సేవలు అందించి రాణించారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు, సెక్రటరీ కర్నాటి సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యాంబాబు, ట్రెజరర్ దేవిసెట్టి వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రధాన సలహాదారు కనకం జనార్ధన్, సభ్యులు, అచ్యుత్, రాజోలు శ్రీశైలం, నిమ్మల మురళీ, రంగా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రిజర్వేషన్ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న బాబు

నేలకొండపల్లి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు పర్రెబోయిన బాబు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తకొత్తూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ సాధనకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ.25 వేలు పెన్షన్‌ను అందించాలన్నారు. వారి కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 29న మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, బెల్లంకొండ నాగేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన

ఖమ్మం మామిళ్లగూడెం: చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు పర్యావరణ ఉద్యమంలో భాగంగా ఆదివారం ఖమ్మంలో అనేక ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ ఖమ్మం నార్త్, సౌత్ సీఐఓల ఆధ్వర్యాన మిషన్ ప్లాంటేషన్లో భాగంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో సీఐఓ పిల్లలకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అలాగే సందర్శకులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తూ ప్లే కార్డ్స్‌ను, ఫ్లెక్సీలను ప్రదర్శించారు. నార్త్ అధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, ఐటీ రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, సౌత్ అధ్యక్షురాలు నాజియా, సీఐఓ ఇన్‌చార్జి జహీరా తదితరులు పాల్గొన్నారు.

చలోఢిల్లీని జయప్రదం చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 23, 24న నిర్వహించనున్న హలో బీసీ చలో ఢిల్లీని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి కోరారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు నారాయణ వరపు శ్రీనివాస్ అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నలమాస సుగుణ, టౌన్ అధ్యక్షుడు, వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శి నాగయ్య, వెంకటాచారి, పులుసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో విద్యార్థులు, సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: నగరంలోని వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించినట్లు డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు పోలింగ్‌పై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా బోనాల జాతర

ఆషాఢమాసం చివరి ఆదివారం కావడంతో బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో మహిళలు బోనాలు తయారుచేసి ఊరేగింపుగా వచ్చి గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కామేపల్లి: టేకులతండాలో..



రఘునాథపాలెం: పువ్వాడనగర్‌లో..



ఖమ్మంఅర్బన్: ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో..

27న పీవైఎల్ రాష్ట్ర కౌన్సిల్..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 27న హైదరాబాద్ విద్యానగర్ మార్క్స్ భవన్‌లో జరిగే పీవైఎల్ రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్‌వి.రాకేష్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘ జనరల్ కౌన్సిల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో డ్రగ్స్, గంజాయి సేవిస్తూ తమ జీవితాలను కోల్పోతున్నారని, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. బెల్ట్ షాపులు, కల్తీ కల్లు దుకాణాలు మూసివేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, యువత సమస్యపై ఉద్యమాలు చేపట్టేందుకు కౌన్సిల్‌లో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జక్కుల భరత్, సీహెచ్.కృష్ణ, తోట రమేష్, ఇస్లావత్ రమేష్, గోడ్డెటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి..



మాట్లాడుతున్న ఆవుల మంగతాయి

తిరుమలాయపాలెం: సీజనల్ వ్యాధులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి అన్నారు. మండలంలోని పిండిప్రోలులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలు జ్వరాలు, ఇతర వ్యాధుల బారిన పడి ప్రయివేటు ఆసుపత్రులలో లక్షల రూపాయల ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్య ఉందన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మండల కేంద్రాల్లో 24 గంటల వైద్యసేవలు అందించాలన్నారు. ప్రతాపని శోభారాణి, పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని, గొడుగు ముత్తమ్మ, శీలం పూలమ్మ, బందెల లలిత, వసుమతి, గౌని పద్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని చర్చికాంపౌండ్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ నాగార్జున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారపు పేట, రిక్కాబజార్, చర్చి కాంపౌండ్, రామకృష్ణనగర్, మేదరి బజార్, అమ్మభవాని టెంపుల్, రంగవారి వీధి ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

ఖమ్మం మామిళ్లగూడెం: నాగరిక్ వికాస్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌వీకే స్టేట్ ఆపరేషన్ మేనేజర్ మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం అజీజ్ గల్లీలో యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాగరిక వికాస కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అనేక సేవలు ఉచితంగా ఆన్‌లైన్ చేయబడతాయన్నారు. యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ... షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, ఆధార్ కార్డ్ కరెక్షన్స్, ఓటర్ ఐడీ, పాన్‌కార్డ్, స్కాలర్‌షిప్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ తదితర సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు అబ్దుల్ మలిక్, మహమ్మద్ యాకుబ్ పాషా, అబ్దుల్ సలాం, కో ఆర్డినేటర్ ఖాజా, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం



నిర్మాణం ప్రారంభిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు లబ్ధిదారులు ఆదివారం ముగ్గులు వేసి నిర్మాణాలు ప్రారంభించారు. త్వరలోనే ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ రాంప్రసాద్, చెరుకూరి పూర్ణ, మాధంశెట్టి హనుమంతురావు తదితరులు పేర్కొన్నారు.

ఎంపీటీసీ స్థానాలు ఖరారు..



రూరల్ ఎంపీడీఓ కార్యాలయం

ఖమ్మంరూరల్: మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల విభజన, ఎంపీటీసీ స్థానాలను అధికారులు ఖరారు. గతంలో మండలంలో మొత్తం 28 పంచాయతీలుండగా 10 పంచాయతీలను పూర్తిగా, మరో రెండు పంచాయతీలైన పల్లెగూడెం, పోలేపల్లిలను సగభాగం నూతనంగా ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీలో అధికారులు విలీనం చేశారు. కాగా ఇవి పోను 21 పంచాయతీలు రూరల్ మండలంలో మిగలగా మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. కామంచికల్‌లో 2, 260 మంది ఓటర్లు, పడమటి తండాలో పడమటితండా, దారేడు 1,960, పోలిశెట్టి గూడెంలో పోలిశెట్టిగూడెం, తీర్థాల కలిపి 2,855, మంగళగూడెం స్థానంలో 2,420, గూడురుపాడులో గూడురుపాడు, తనగంపాడు కలిపి 2,373, కాచిరాజుగూడెంలో కాచిరాజుగూడెం, కస్నాతండా కలిపి 2,989, చింతపల్లి స్థానంలో చింతపల్లి, ఆరేకోడు, ఆరేకోడుతండా కలిపి 3,181, ఎం.వెంకటాయపాలెం1లో 3,133, ఎం వెంకటాయపాలెం 2లో 1,875, పోలేపల్లిలో 1,610, గోళ్లపాడులో 2,322, కొండాపురంలో కొండాపురం, ఆరెంపుల కలిపి 3,526, పొన్నేకల్‌లో 1,649, తల్లంపాడులో 3,540 మంది ఓటర్లున్నారు. మొత్తం ఓటర్లు 35,693 మంది ఉన్నారు.

కూసుమంచిలో 17 స్థానాలు..

కూసుమంచి: మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలు ఖరారయ్యాయి. వీటిలో 50,357 మంది ఓటర్లుండగా అందులో 24,321 మంది పురుషులు, 26035 మంది మహిళలు, ఒకరు ఇతరులు ఉన్నారు. బోడియాతండా, చేగొమ్మ, ఈశ్వరమాధారం, గైగోళ్లపల్లి, గట్టుసింగారం, గోరీలపాడు తండా, జీళ్లచెరువు, జుజుల్‌రావుపేట, కూసుమంచి, లోక్యాతండా, మల్లేపల్లి, నాయకన్‌గూడెం, నర్సింహులగూడెం, నేలపట్ల, పాలేరు, పెరికసింగారం, పోచారం ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

నేలకొండపల్లిలో 18..

నేలకొండపల్లి: మండలంలోని 18 ఎంపీటీసీ స్థానాలలో ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. మండలంలోని 18 ఎంపీటీసీలు 32 పంచాయతీలు, 300 వార్డులు ఖరారు చేశారు. ఈ మేరకు మోటాపురం ఎంపీటీసీ స్థానంలో శంకరగిరితండా, మోటాపురం కలిపి 2,471, రాజేశ్వరపురంలో అమ్మగూడెం, రాజేశ్వరపురం కలిపి 3,591, చెన్నారంలో చెన్నారం, సుర్దేపల్లి కలిపి 2,676, మండ్రాజుపల్లిలో మండ్రాజుపల్లి, రామచంద్రాపురం కలిపి 2,428, బోదులబండలో 2,576, కోరట్లగూడెంలో ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెంలో 3,702, నేలకొండపల్లి1లో 2,469, 2లో 2,486, 3లో 1,978, ముజ్జుగూడెంలో అన్నాసాగరం, ముజ్జుగూడెం కలిపి 2,560, గువ్వలగూడెంలో 1,807, నాచేపల్లిలో కొత్తకొత్తూరు, నాచేపల్లి, సదాశివాపురంలో 2,978, పైనంపల్లిలో పైనంపల్లి, తిరుమలాయపాలెంలో కలిపి 2,739, భైరవునిపల్లిలో అజయ్‌తండా, బైరవునిపల్లి 2,237, మంగాపురంలో 2,526, రాయగూడెంలో బుద్ధారం, రాయగూడెం కలిపి 3,434, అప్పలనరసింహాపురంలో పురం, కట్టుకాచారం, కొంగర కలిపి 3,019 ఓటర్లు ఉన్నారు.